
# మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
బుధవారం । 5 । ఆగస్టు। 2026 పేజీలు: 8



# అటవీ సంపదను, భూములను కాపాడాలి

**శ్యామ్ సుందర్ రావు**

జహీరాబాద్ ఆగస్టు 4 మనం న్యూస్: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండలం గుడుపల్లి, ఔరంగానగర్ పరిధిలోని అటవీ భూములను కొందరు ఆక్రమిస్తున్నారనే సమాచారంతో స్థానిక అటవీ శాఖ అధికారి శ్యామ్ సుందర్ రావు ఆధ్వర్యంలో ఆ శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. జేసీబీ సాయం తో అటవీ భూముల హద్దులను గుర్తించి భూ విస్తీర్ణాన్ని కూడా పరిశీలించారు. అటవీ సంపద పరిరక్షణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అటవీ భూములను ఆక్రమించ నివ్వొద్దని, విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. అటవీ సంపదను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, ఎఫ్ఎస్ఓలు, ఎఫ్బీఓలు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు ప్రాధాన్యత

నారాయణఖేడ్ నియోజకవర్గం:కల్హేర్‌లో నూతన గ్రంథాలయ ప్రారంభం, సిర్గాపూర్ లో నల్లవాగు ప్రాజెక్ట్ పరిశీలన
- ప్రతి మండలంలో లైబ్రరీలు ఏర్పాటు చేస్తాం: ఎమ్మెల్యే సంజీవరెడ్డి
- రైతులకు అవసరమైన సమయంలోనే నీరు: ప్రాజెక్ట్ వద్ద ఎమ్మెల్యే సమీక్ష





*నారాయణఖేడ్, ఆగస్టు 04 (మనం న్యూస్): నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం నియోజకవర్గంలో పర్యటించి విద్య, సాగునీటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.*

2

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధిలో పరిశ్రమల భాగ్యస్వామ్యం మరింత పెరగాలి..

బాల వికాస ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం..

అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

2





# గౌడ సంఘం బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

3



# విద్యకు ప్రాధాన్యత





**నారాయణఖేడ్ నియోజకవర్గం:కల్హేర్‌లో నూతన గ్రంథాలయ ప్రారంభం, సిర్గాపూర్ లో నల్లవాగు ప్రాజెక్ట్ పరిశీలన**

**- ప్రతి మండలంలో లైబ్రరీలు ఏర్పాటు చేస్తాం: ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**- రైతులకు అవసరమైన సమయంలోనే నీరు: ప్రాజెక్ట్ వద్ద ఎమ్మెల్యే సమీక్ష**



నారాయణఖేడ్, ఆగస్టు 04 (మనం న్యూస్): నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం నియోజకవర్గంలో పర్యటించి విద్య, సాగునీటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**కల్హేర్‌లో నూతన శాఖ గ్రంథాలయ ప్రారంభం**

కల్హేర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శాఖ గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మరియు జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అంజయ్య కలిసి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థను తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. ఏ ఒక్క గ్రంథాలయాన్ని కూడా పట్టించుకోకుండా విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించారు' అని ఆరోపించారు. సమాజంలో ఉన్నత హోదా, మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలంటే విద్య ఒక్కటే ప్రధాన మార్గం అని అన్నారు. 'ప్రజా ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రి , నేను కూడా విద్యా వ్యవస్థకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రతి మండల కేంద్రంతో పాటు పెద్ద గ్రామాల్లో గ్రంథాలయాలను అందుబాటులోకి తెస్తున్నాం' అని తెలిపారు.

'లైబ్రరీలను ఏర్పాటు చేసి వసతులు కల్పించడం మా బాధ్యత. వాటిని సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించడం విద్యార్థుల బాధ్యత' అంటూ యువత పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**సిర్గాపూర్ లో నల్లవాగు ప్రాజెక్ట్ పరిశీలన**

అదే రోజు సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ ను ఎమ్మెల్యే సంజీవరెడ్డి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాజెక్ట్ లోకి వరద నీరు చేరుతుండటంతో నీటి నిల్వలు, కాలువల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

రైతులు కలిసి 'సార్, పొలాలు నిండు కుండలా ఉన్నాయి. పంటలకు అవసరమున్నప్పుడే నీరు విడుదల చేయండి' అని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. 'రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని విమర్శించడానికి సిగ్గుండాలి. గత పాలనలో రెండు పంటలు ఎండబెట్టింది మీరే. సొంత చెరువులు నింపుకోవడం తప్ప సామాన్య రైతును పట్టించుకోలేదు' అని అన్నారు. 'నల్లవాగు పేరుతో కోట్లు దోచుకున్నారు తప్ప కాలువల బుష్ కటింగ్, పూడికతీత చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక స్వయంగా పర్యవేక్షించి పనులు చేయించాం. చివరి ఆయకట్టు వరకు నీరందించాం' అని వివరించారు.

ప్రాజెక్ట్ నీటిని అనవసరంగా వృధా చేయకుండా, పంటలకు అవసరమైన సమయంలోనే వదులుతామని స్పష్టం చేశారు. రైతుల మేలు కోసం నిరంతరం అధికారులతో సమీక్షిస్తున్నామని హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, నీటిపారుదల శాఖ అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

**ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి..**

**బాల వికాస ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం..**

**అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన**





జిన్నారం , ఆగస్టు;04;(మనం న్యూస్): ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మినీ ఇండియా గా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని.. వాటి బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. విద్యారంగం అభివృద్ధికి బాల వికాస ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని వారికి సూచించారు.

గడ్డ పోతారం మునిసిపాలిటీ పరిధిలోని వావిలాల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోల్ టెక్ కంపెనీ సహకారంతో బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రెండు అదనపు తరగతి గదులను మంగళవారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..ఇష్టపడి చదివి, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. విద్యార్థులు విద్యను కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగడానికి ఒక సాధనంగా భావించాలని ఆయన సూచించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపే మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించినా రు .ప్రతిభకు కృషి తోడైతే విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.

పేద, మధ్య తరగతి విద్యార్థులు అత్యధికంగా విద్యను అభ్యసించే ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని పరిశ్రమలు విద్యారంగం అభివృద్ధికి మరిన్ని సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరారు.

పాఠశాల నుండి ప్రధాన రహదారి వరకు సీసీ రోడ్డు లేకపోవడం మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం ప్రత్యక్షంగా చూస్తున్నానని.. వెంటనే సిసి రోడ్డు నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ తాన్య కు ఆదేశించారు . వావిలాల గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ తాన్య, బాల వికాస్ ఫౌండేషన్ అధ్యక్షులు ఇంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, కౌన్సిలర్లు అశోక్, సతీష్, కో ఆప్షన్ సభ్యులు రవీందర్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ఆయా వార్డుల ప్రజా ప్రతినిధులు, ప్రోగ్రాం మేనేజర్ తిరుపతి, మోల్ టెక్ పరిశ్రమ ప్రతినిధి ఉగేష్,తదితరులు పాల్గొన్నారు.








# గౌడ సంఘం బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్







సంగారెడ్డి ఆగస్టు 4 మనం న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఆషాఢ బోనాల ఊరేగింపు కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బోనాలు సమర్పించిన మహిళలకు, భక్తులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.



ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు, శివశక్తుల వేషధారణలు, డప్పు వాయిద్యాలు, సంప్రదాయ కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గౌడ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క నాగరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ,నరేందర్ గౌడ్, చింత సాయినాథ్, భరత్ గౌడ్, కిరణ్ గౌడ్ , సంకీర్త్ గౌడ్ , శ్రీకాంత్ గౌడ్ , దుర్గ గౌడ్ , సంగమేశ్వర్ గౌడ్ , కౌన్సిలర్ నాని, జీవీ శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, విఠల్, గోవర్ధన్ రెడ్డి, ప్రభు గౌడ్, గౌడ సంఘం నాయకులు, మహిళలు, భక్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరు, ఆగస్టు 4(మనం న్యూస్) : రానున్న స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని..పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో అంగరంగ వైభవంగా పంద్రాగస్టు వేడుకలు నిర్వహిస్తున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో వేడుకలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఏటా మాదిరిగానే సంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్,



తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే ప్రతి పాఠశాలకు ఐదు వేల రూపాయల నగదు బహుమతి తో పాటు, ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన పాఠశాలలకు 20 వేలు, 15 వేలు, 10 వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర ఘట్టాలను, సంస్కృతిని మరిపించేలా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు.

# పిఆర్‌సీని 51 శాతం ఫిట్మెంట్‌తో వెంటనే ప్రకటించాలి

**- బదిలీలు ప్రమోషన్ల చట్టం రూపొందించాలి**
**- ఎస్టియు టీఎస్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సాబేర్ అలీ**
**- ఎస్టియు 80 వసంతాల వైభవోత్సవం పోస్టర్ ఆవిష్కరణ**

రామచంద్రపురం, ఆగస్టు 4(మనం న్యూస్): స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రామచంద్రపురం మండల శాఖ ఆధ్వర్యంలో మండలౌలోని పలు పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలలో ఉపాధ్యాయులతో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సయ్యద్ సాబేర్ అలీ, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రాథోడ్ లు మాట్లాడుతూ..ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తూ పరిష్కరిస్తున్న ఏకైక సంఘం ఎస్టీయూ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య భద్రత కోసం జారి చేస్తున్న హెల్త్ కార్డులను కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్య పథకం సిజిహెచ్ఎస్ ప్యాకేజీకి సమానంగా ఉండేలా ధరలను సవరించి అన్ని కార్పొరేట్, నెట్వర్క్ ఆసుపత్రులలో ఎలాంటి సీలింగు లేకుండా ఉండేలా హెల్త్ కార్డులు అమలు చేయాలన్నారు. అదే మాదిరిగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నట్టుగా అవుట్ పేషెంట్ వైద్య సేవలు కూడా అందేలా చూడాలని అన్నారు. అలాగే భార్య, భర్తలో ఎవరైనా సాఫ్ట్వేర్, బ్యాంకు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి అయిన పక్షంలో ఆప్షన్స్ సదుపాయం కల్పించాలని అన్నారు. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో 10 శాతం పోస్టులు ఖాళీగా ఉంటే వెంటనే వాటిని భర్తీ చేయాలని సూచిస్తుంది. కావున దానికి




అనుగుణంగా పదవి విరమణ కారణంగా ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ గెజిటెడ్ హెడ్మాస్టర్ పదోన్నతులు ప్రతి సంవత్సరం జరిగే విధంగా పదోన్నతులు బదిలీలు చట్టం చేసి చేపట్టాలని అన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ తో పాటు అర్హత మార్కులు తగ్గించాలి, 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు వారి సొంత జిల్లాలకు పంపాలి, పిఆర్సి కమిటీ వేసి మూడేళ్లు దాటిందని, వెంటనే రిపోర్ట్ తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్ తో అమలు చేయాలని, అలాగే పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, పటాన్ చెరు మండల అధ్యక్షులు సుందర్రావు, ప్రధాన కార్యదర్శి గోపాల్, రామచంద్రపురం అధ్యక్షులు ప్రకాష్ ప్రధాన కార్యదర్శి షరీఫ్, నాయకులు పోచయ్య, మమత, లక్ష్మి, ధర్మ బిక్షం, కృష్ణ గౌడ్, ధర్మ నాయక్, తులసి లావణ్య కుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ను తనిఖీ చేసిన ఝరాసంగం ఎంపీడీవో మంజుల



ఝరాసంగం ఆగస్టు. 04.మనం. న్యూస్: ఝరాసంగం మండలంలోని బీసీ వసతి గృహాన్ని ఎంపీడీవో మంజుల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, వాటి నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం వసతి గృహంలోని మౌలిక వసతులైన తాగునీటి సరఫరా, విద్యుత్, మరుగుదొడ్లు, విద్యార్థుల వసతి సౌకర్యాలు, ప్రహరీ గోడ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వసతి గృహం మెట్రన్ శారదతో పాటు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ మోడల్ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు స్పెషల్ డ్రైవ్

**- ఆగస్టు 6 నుండి 11 వరకు దోస్త్ రిజిస్ట్రేషన్**
**- ఆగస్టు 12 వరకు ఆప్షన్స్ పెట్టుకోవాలని ప్రిన్సిపల్ సూచన**

నారాయణఖేడ్ ఆగస్టు 04 (మనం న్యూస్): నారాయణఖేడ్ ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం స్పెషల్ డ్రైవ్ ద్వారా మరో అవకాశం కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.నారాయణ తెలిపారు.

ఇంకా ప్రవేశాలు పొందని ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 6వ తేదీ నుండి 11వ తేదీ వరకు దోస్త్ వెబ్సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

అలాగే ఈ నెల 12వ తేదీ వరకు ఆప్షన్స్ వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని తెలిపారు.

ప్రవేశాలు, రిజిస్ట్రేషన్ కు సంబంధించిన మరిన్ని వివరాలకు 9182793926 నెంబర్ లో సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు.

తెలంగాణలో ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆగస్టు 6 నుంచి కొత్త విధానంలో ఎరువుల విక్రయం

**ముందస్తుగా నమోదు చేసుకోవాలని రైతులకు సూచన వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా**



అక్కన్నపేట ఆగస్టు 04 (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 6 నుంచి ఎరువుల విక్రయంలో కొత్త విధానం అమల్లోకి రానుందని మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా తెలిపారు. ఇకపై యూరియా, డీఏపీ, ఎన్పీకే మిశ్రమ ఎరువులు, పొటాష్ తదితర ఎరువులను ఎరువుల విక్రయ నిర్వహణ (ఎఫ్ఎఫ్ఎస్) యాప్ ద్వారానే విక్రయించనున్నట్లు వెల్లడించారు. రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడీ) లేదా ఆధార్ నంబర్లో నమోదు చేసుకోవచ్చని, ఆధార్కు అనుసంధానమైన మొబైల్ నంబర్ తప్పనిసరిగా పనిచేసే స్థితిలో ఉండాలని సూచించారు. రైతులు భూమి, సాగు పంట, అవసరమైన ఎరువుల వివరాలను యాప్లో నమోదు చేస్తే త్వరిత స్పందన (క్యూఆర్) కోడ్ జారీ అవుతుందని, దానిని ఎరువుల విక్రయ కేంద్రంలో చూపించి ఎరువులు పొందవచ్చని తెలిపారు. రైతు స్వయంగా రాలేని పరిస్థితిలో ప్రతినిధి ద్వారా కూడా ఎరువులు తీసుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు

ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఎరువుల బుకింగ్ యాప్ ఆగస్టు 5 రాత్రి నుంచి పనిచేయదని, రైతులు కొత్త ఎఫ్ఎఫ్ఎస్ యాప్ను వినియోగించాలని కల్ సూచించారు. రైతులందరూ ఆధార్, మొబైల్ నంబర్, భూమి, పంట వివరాలను సిద్ధం చేసుకుని సమీప ఎరువుల విక్రయ కేంద్రం లేదా వ్యవసాయ శాఖ అధికారుల సహాయంతో నమోదు చేసుకోవాలని తస్లీమా సుల్తానా కోరారు.

# కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ పేద ప్రజలకు వరం

**వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి**

అల్లాదుర్గం. మనం న్యూస్ ( ఆగస్టు 4). పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం.. భరోసా కల్పిస్తుందని వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి అన్నారు. మంగళవారం అల్లాదుర్గం తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ్ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డలు వివాహాలకు ఆర్థికంగా



తోడ్పాటు అందించే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ,అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, కార్యదర్శి బాల కిషన్,ఆయా గ్రామాల సర్పంచులు సౌమ్య సురేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,గోపాల్ రెడ్డి, శిథర్ రెడ్డి,వీరన్న, శంకర్ నాయక్, మాన్య నాయక్, కాంగ్రెస్ నాయకులు నర్సింలు, శ్రీశైలం, సదానందం, వెంకట్, సాయి బాబా, తదితరులున్నారు.

# వ్యవసాయ కూలీలకు పునరావాసం కల్పించే వరకు నిమ్జ్‌లో అన్ని పనులు నిలిపివేయాలి - వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**తహసీల్దార్ కార్యాలయం ముందు బైటయింపు. కోర్టు ఆర్డర్లను ధికరిస్తే పోరాటం ఉధృతం. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. రాంచందర్.**



ఝరాసంఘం, ఆగస్టు 4:. మనం. న్యూస్: నిమ్జ్ ప్రాజెక్టు ప్రభావిత వ్యవసాయ కూలీలకు ఎ..ఝూ`.38 ప్రకారం పునరావాసం, పునర్నిర్మాణం, జీవనోపాధి హక్కులు కల్పించకుండా నిమ్జో ఎలాంటి పనులు కొనసాగించరాదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. రాంచందర్ డిమాండ్ చేసినారు.

ఝరాసంఘం మండల డిప్యూటీ తహసీల్దారు గౌరవ తెలంగాణ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని, అలాగే 2016లో జారీ చేసిన నిర్దోశాజ్ఞలను కచ్చితంగా అమలు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించి వినతిపత్రం సమర్పించారు.

వినతిపత్రంలో"ఐకో ప్రాజెక్టు కారణంగా జీవనోపాధి కోల్పోయిన వ్యవసాయ కూలీలు, చేతివృత్తిదారులు, భూమిలేని నిరుపేద కుటుంబాలను ఇప్పటి వరకు గుర్తించకపోవడం, సర్వే నిర్వహించకపోవడం, గ్రామసభలు ఏర్పాటు చేయకపోవడం, పునరావాస ప్యాకేజీలపై ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోవడం పూర్తిగా భూసేకరణ, న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునర్నిర్మాణ హక్కుల చట్టం-2013తో పాటు ఎ..ఝూ`.38 నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు.

అలాగే చట్టప్రకారం పునరావాసం పూర్తికాకముందే రైతులను సాగు చేయకుండా అడ్డుకోవడం, భూములకు కంచెలు వేయడం, తవ్వకాలు, రోడ్ల నిర్మాణం వంటి చర్యలు చేపట్టడం పూర్తిగా చట్టవిరుద్ధమని, హైకోర్టు ఆదేశాలను ధిక్కరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా చిత్తశుద్ధితో వ్యవహరిస్తే ప్రాజెక్టు ప్రభావితకు చట్టబద్ధమైన పునరావాసం కల్పించే వరకు నిమ్జ్ లో జరుగుతున్న అన్ని పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గౌరవ హైకోర్టు ఉత్తర్వులు, కేంద్ర భూసేకరణ చట్టం-2013 మరియు ఎ..ఝూ`.38 నిబంధనలను తక్షణమే అమలు చేసి ప్రభావిత కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకుండా బలవంతపు చర్యలు కొనసాగిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.





ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎం. శంకర్, ప్రధాన కార్యదర్శి చంద్రన్న, ఉపాధ్యక్షులు బాలప్ప, జయమ్మ, గోపాల్, అంజన్న, నర్సమ్మ, మొనప్ప, అనిషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హరీశ్ రావు గారి మీద కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు అవివేకం



గజ్వేల్ ఆగస్టు 4 మనం న్యూస్: మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారి మీద కాంగ్రెస్ నాయకులు వరసగా చేస్తున్న విమర్శలు అర్థరహితమని అవి వారి అవివేకానికి నిదర్శనం అని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యల మీద నిరంతరం ప్రశ్నిస్తున్న హరీష్ రావు ని వ్యక్తిగతంగా కట్టడి చేయాలని కాంగ్రెస్ నాయకులు భావించడం వారి మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు.గుడికి వెళ్లి దేవుడిని దర్శనం చేసుకోవడం రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని దానికి ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు.హరీష్ రావు కూడా తన విశ్వాసం ప్రకారం గుడికి వెలితే ఆ విషయాన్ని రాద్ధాంతం చేస్తూ కాంగ్రెస్ నాయకులు క్షుద్ర పూజలు చేశాడని మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు.ముఖ్యమంత్రి తన వ్యాఖ్యల ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అని మాట్లాడగా విద్యార్థులు, బి ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా ప్రతిస్పందించిందని ఆ విషయాన్ని పక్క దారి పట్టించడానికి అద్దంకి దయాకర్,సామ రామ్మోహన్ రెడ్డిలతో ఈ క్షుద్రపూజల విషయాన్ని తెర మీదకు తీసుకువచ్చారని అన్నారు.ఈ క్రమంలోనే హరీష్ రావు మీద ఈ అసత్య ఆరోపణలకు తెగబడ్డారని ఆ నిరాధార ఆరోపణలు చేసిన వాళ్ళిద్దరికీ హరీష్ రావు గారు లీగల్ నోటీసులు పంపారని అన్నారు.అయినప్పటికీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ మళ్లీ ఆ విషయాన్ని ప్రస్తావించడం సరైనది కాదన్నారు.రాజకీయాల్లో అధికార పార్టీకి అధ్యక్షునిగా ఒక గౌరవ ప్రదమైన స్థానంలో ఉన్న మహేష్ కుమార్ కూడా అవగాహన లేకుండా సమాజం ఏ మాత్రం సహించలేని క్షుద్రపూజల గురించి మాట్లాడడం మంచిది కాదన్నారు.తన పార్టీ వ్యక్తులు మాట్లాడిన అసత్యాలను ఖండించాల్సిన మహేష్ కుమార్ వాళ్లను వెనకేసుకొచ్చి తాను కూడా అవే వ్యాఖ్యలు చేయడం వారికి తగదన్నారు.క్షుద్ర పూజలు చేయాల్సిన అవసరం కర్మ ఎవరికీ లేదన్నారు.



# భామన చెరువులోకి పరిశ్రమ వ్యర్థ జలాలు

**- భామన చెరువు బఫర్జోన్లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు.**

జిన్నారం,ఆగస్టు 04;(మనం న్యూస్): భామన చెరువు బఫర్జోన్లో నిబంధనలకు విరుద్ధంగా వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడంతో పాటు పరిశ్రమ నుంచి విడుదలవుతున్న వ్యర్థ జలాలను చెరువులోకి వదులుతున్నారని ఆరోపిస్తూ ఊట్ల మత్స్య సహకార సంఘం నాయకులు అధికారులను ఆశ్రయించారు. సంఘం అధ్యక్షుడు బుషిగారి కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున స్వామికి వినతిపత్రం అందజేశారు.

పరిశ్రమ నుంచి విడుదలవుతున్న వ్యర్థ జలాల వల్ల చెరువులో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు దురద, చర్మ సంబంధిత వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని సంఘం నాయకులు ఆరోపించారు. బఫర్జోన్లో అక్రమ నిర్మాణాలు కొనసాగుతుండటంతో పాటు పర్యావరణానికి ముప్పు వాటిల్లే పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. వెంటనే స్థల పరిశీలన నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున స్వామి, సంబంధిత శాఖల అధికారులతో విచారణ జరిపించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సత్యనారాయణ, మల్లేష్, పూజారి శ్రీనివాస్, బిక్షపతి, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**లబ్ధిదారులకు ఆర్థిక భరోసా.. ప్రభుత్వం అండగా ఉంటుందని నాయకుల భరోసా**
**అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి**
**వట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజనాల విశ్వాస్**

మనం న్యూస్ వట్పల్లి ఆగస్టు 04:- వట్పల్లి మండల కేంద్రంలోని వ్యవసాయమార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు వట్పల్లి మండల అధ్యక్షులు వజనాల విశ్వాస్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్న పేదలకు మరియు తీవ్రమైన అనారోగ్యాలతో ఖరీదైన వైద్యం భరించలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఒక గొప్ప ఆర్థిక భరోసా, ఒక వరం లాంటిది అని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తామని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదరరాజనర్సింహ, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రవీందర్, లింగారెడ్డి, జ్యోతి మోహన్, ఏఎంసి డైరెక్టర్ దిగంబర్ రావు, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ పాటిల్, ఎన్ఎస్యూఐ నియోజకవర్గ అధ్యక్షులు ఖాజా, మండల ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు రుక్మొద్దీన్, మండల నాయకులు పత్రి విట్టల్, ఖదీర్, సుధాకర్, ఇస్మాయిల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థపరుడు డాక్టర్ హేమరాజ్ సింగ్

**పేదలకు వైద్యం చేయడమే ఆయన ధ్యేయం**
**వైద్యరత్న బిరుదు రావడం అభినందనీయం**



గజ్వేల్ ఆగస్టు 4 మనం న్యూస్: స్వార్థం లేని సేవ చేసే వ్యక్తి డాక్టర్ హేమరాజ్ సింగ్ అని ఆర్ఎంపి, పి.ఎం.పి డాక్టర్లు కొనియాడారు. మంగళవారం నాడు రామాయంపేట లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వైద్యరత్న అవార్డు అందుకున్న సందర్భంగా డాక్టర్ హేమరాజ్ సింగ్ కు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కొనియడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంట మండలం రామాయంపేట మండలం దుబ్బాక మండలానికి చెందిన ఆర్.ఎం.పి పిఎంపి వైద్యులు కేంద్రం నరేష్ రాము, శ్యామ్ వెంకటట్లు మాట్లాడుతూ దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో నిస్వార్థంగా సేవ చేయడంలో ముందున్నాడంటే అది ఒక్క డాక్టర్ హేమరాజ్ సింగ్ కె దక్కుతుందన్నారు. దుబ్బాక ప్రభుత్వాసుపత్రిలో ఆస్పత్రి సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తూ ఎంతోమందికి ఆపరేషన్లు చేస్తూ ప్రజల అభిమానాన్ని చేరుకొనడంలో డాక్టర్ హేమరాజ్ కృషి ఎంతో ఉందని కొనియాడారు. దుబ్బాక పరిసర ప్రాంతాలతో పాటు రామాయంపేట చేగుంట మండలాల లోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు దుబ్బాక ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు నిర్వహించుకోవడం పరిపాటుగా మారిపోయిందని అది ఒక్క డాక్టర్ హేమరాజ్ సింగ్ కె సాధ్యమైంది అన్నారు. డాక్టర్ సేవల గురించి ప్రభుత్వం వైద్యరత్న అవార్డును ప్రధానం చేయడం ఈ ప్రాంత ప్రజలతో పాటు తమకు ఎంతో గర్వకారణంగా ఉందని ఆనందాన్ని వెలుబుచ్చారు. అనంతరం డాక్టర్ హేమరాజ్ సింగ్ ను మెమెంటు శాల్వాల ద్వారా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చేగుంట రామాయంపేట దుబ్బాక మండలాలకు చెందిన ఆర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్లతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

# గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు శుభాకాంక్షలు



గజ్వేల్ ఆగస్టు 4 మనం న్యూస్: గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కొమ్ము రాజశేఖర్ ను కలిసి అభినందనలు తెలిపిన దుబ్బాక హుస్నాబాద్ సూపరింటెండెంట్ లు కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మంగళవారం నాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ కార్యాలయంలో దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమ్రాజ్ సింగ్, హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డి లు కలిసి ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ పదవి బాధ్యతలు స్వీకరించడంతో రాజశేఖర్ ను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ హేమ్రాజ్ సింగ్ మాట్లాడుతూ సౌమ్యుడు అయిన రాజశేఖర్ గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ పదవి స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందని తాను గాంధీ ప్రభుత్వాసుపత్రిలో చదివేటప్పుడు రాజశేఖర్ సీనియర్ అని విధుల పట్ల నిక్కచ్చిగా ఉండే వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ రాము, డాక్టర్ త్రివేణి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



**ఆగస్టు 6న జరిగే...**

# సంకల్ప సభను విజయవంతం చేయండి

గజ్వేల్ ఆగస్టు 4 మనం న్యూస్: సామాజిక న్యాయం, బడుగులకు రాజకీయ ప్రాతినిధ్యం లక్ష్యంతో తెలంగాణ రక్షణ సేన ఈ నెల 6న సరూర్నగర్, ఇండోర్ స్టేడియంలో తలపెట్టిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభకు గజ్వేల్ నుండి 1000 మంది ముఖ్య కార్యకర్తలతో తరలి వెళ్తున్నట్లు హైకోర్టు న్యాయవాది, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొట్టాల యాదగిరి ముదిరాజ్ తెలిపారు. మంగళవారం గజ్వేల్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వారి స్ఫూర్తితో టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ ప్రతినిధులు హాజరుకానున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమం ఆశించిన సామాజిక న్యాయం జరగలేదని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి వర్గానికి, వెనుక బడిన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పిౌచడం ఈ సదస్సు ఏర్పాటు లక్ష్యమని అన్నారు. సంకల్ప సభతో పేదలకు జరుగుతున్న అన్యాయాన్ని నిలదీస్తూ సామాజిక న్యాయౌ అమలు తదితర ప్రజల అభిప్రాయాన్ని పాలకుల దృష్టికి బలంగా తేనున్నట్లు చెప్పారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఆకాంక్షించిన సామాజిక తెలంగాణ నిర్మాణమే సభ లక్ష్యమని, రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాధికారంలో సముచిత వాటా కల్పించే దిశగా ఈ సభా వేదిక అడుగులు వేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎడ్ల నర్సింలు, శ్రీకాంత్, స్వామి, అమర్ సింగ్, చందు, ప్రసాద్, కుమార్, వెంకటేష్ , అశోక్, రాజేష్, కిషన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యువతలోని ప్రతిభను వెలికి తీసేందుకే టోర్నీ

**గుమ్మడిదల ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు**



గుమ్మడిదల ( మనం న్యూస్) ఆగస్టు 4 : యువతలోని ప్రతిఘుటన వెలుగు వెలికి తీసేందుకే గుమ్మడిదల ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు స్వప్నిక్, పవన్ చంద్ర తెలిపారు. నాలుగు జట్ల మధ్య 12 మ్యాచ్ లు ఉత్కంఠ భరితంగా కొనసాగాయని, నరేష్ నాయకత్వంలోని బుల్స్ జట్టు వరుసగా రెండోసారి టైటిల్ కైవసం చేసుకోగా రాము నాయకత్వంలోనే గుమ్మడిదల ఫైటర్ జట్టు రన్నర్గా నిలిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో 150 మంది యువతతో భారీ ఫ్లాష్ మాబ్...

**మద్యం, మత్తు,పదార్థాలకు వ్యతిరేకంగా వినూత్న అవగాహన**
**తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఐరా క్రియేటర్స్ ఆధ్వర్యంలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన**







మనం న్యూస్, సిద్దిపేట రిపోర్టర్, ఆగస్టు 04: మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజల్లో చైతన్యం కల్పించే లక్ష్యంతో సిద్దిపేట పాత బస్టాండ్ జంక్షన్లో మంగళవారం భారీ ఫ్లాష్ మాబ్ నృత్య ప్రదర్శన నిర్వహించారు.

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో, ఐరా క్రియేటర్స్ డాన్స్ అండ్ కల్చర్ సొసైటీ అధినేత ప్రవీణ్ కట్ట ఆధ్వర్యంలో, శ్రీ రంగనాయక సాగర్ స్వామి కాలేజ్ ఆఫ్ ఫార్మసీకి చెందిన సుమారు 150 మంది యువతి-యువకులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని తమ నృత్య ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు.

ఈ సందర్భంగా యువత మూడు ప్రధాన సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు...

- మద్యం సేవించి వాహనం నడపరాదు.
- మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి.
- ట్రాఫిక్ నియమాలను పాటించండి.

ఫ్లాష్ మాబ్కు ప్రముఖ సీనియర్ కొరియోగ్రాఫర్ ప్రవీణ్ కట్ట నేతృత్వంలో, కొరియోగ్రాఫర్లు స్వామి ఘటం, అఖి, అవంతికలు శిక్షణ అందించగా, యువత ఉత్సాహభరితంగా ప్రదర్శన ఇచ్చి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.




ఈ వినూత్న కార్యక్రమం సిద్దిపేట నగరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, యువతలో సామాజిక బాధ్యతపై మరింత అవగాహన పెంపొందించేలా సందేశాన్ని విస్తృతంగా చాటింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ డీసీపీ కుశల్కర్, ఏసీపీ రవీందర్ రెడ్డి, వన్టౌన్ సీఐ మహేందర్, ట్రాఫిక్ సీఐ ముత్యం రాజు, సీఐ ఎం మురళి,పోలీసు అధికారులు హాజరై యువత చేస్తున్న సామాజిక చైతన్య కార్యక్రమాన్ని అభినందించారు.

---



నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ బార్ అసోసియేషన్

## మల్లయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

హుస్నాబాద్,రిపోర్టర్ :ఆగస్టు 4 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టు ఎదుట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలోని కొల్లాపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాది మల్లయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తూ విధులను బహిష్కరించారు. బాధిత న్యాయవాది కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించి, హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిత్యం న్యాయం కోసం పోరాటం చేసే న్యాయవాదులపై దాడులు చెయ్యడం దారుణమని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులు ఏదైనా తప్పు చేస్తే సంబంధిత బార్ అసోసియేషన్ లో ఫిర్యాదు చేయాలని లేకుంటే చట్ట ప్రకారం పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేయాలన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడి హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాయిని మల్లేశం,సీనియర్ ఈసీ కన్నోజు రామకృష్ణ, ట్రెజరర్ బోయిని సదన్ మహారాజ్ అధ్యక్షులు యాళ్ల శ్రీనివాస్ రెడ్డి, స్పోర్ట్స్ కిరణ్ కుమార్, లైబ్రరీ సెక్రటరీ దీకొండ ప్రవీణ్ కుమార్, ఈసీ ఉప్పరపల్లి సంపత్ కుమార్ మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదులుపాల్గొన్నారు

---

## రేపు చలో కరీంనగర్... చేనేత చైతన్య సభను విజయవంతం చేయండి



హుస్నాబాద్,రిపోర్టర్:ఆగస్టు 4 మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ₹ఆగస్టు 5న కరీంనగర్లోని పద్మశాలి (ఏసి) కళ్యాణ మండపంలో నిర్వహించనున్న రాష్ట్ర చేనేత చైతన్య మహాసభకు పద్మశాలి కులబంధువులు, చేనేత కార్మికులు, సహకార సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలిరావాలని₹

రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులు గాజుల భగవాన్ నేత మరియు సలహా మండలి చైర్మన్ చింతకింది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీరమోహన్ మరియు ఇతర వ్యక్తులు హాజరై చేనేత రంగం అభివృద్ధి, సంక్షేమంపై ప్రసంగించినట్లు తెలిపారు.

చేనేత రంగం అనేక సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాటి పరిష్కారం కోసం చేనేత కార్మికులందరూ ఐక్యంగా తమ గళాన్ని వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని చేనేత కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా చూడటం, పెండింగ్లో ఉన్న నిధులను విడుదల చేయించడం, చేనేత కార్మికులకు భరోసా కల్పించడం కోసం ఈ సభలో ప్రధానంగా చర్చించనున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ₹డీఆర్ఎఫ్ నిధుల సమస్య, చేనేత భరోసా రెండో విడత నిధుల విడుదల, 2026-27 సంవత్సరానికి ఉత్పత్తి కార్యక్రమాల లక్ష్యాల జారీ, 60 సంవత్సరాలు పైబడిన మరణించిన చేనేత కార్మికుల కుటుంబాలకు బీమా బకాయిల చెల్లింపు, సహకార సంఘాల బలోపేతం₹ తదితర అంశాలపై సభలో చర్చించి ప్రభుత్వానికి స్పష్టమైన డిమాండ్లను వినిపించనున్నట్లు చెప్పారు.

అదేవిధంగా చేనేత కార్మికులకు శాశ్వత మార్కెటింగ్ సౌకర్యం, నూలు సరఫరా సౌకర్యం, పెండింగ్లో ఉన్న సంక్షేమ ప్రయోజనాల విడుదల, చేనేత కుటుంబాలకు సామాజిక భద్రత₹₹ కల్పించాల్సిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

చేనేత రంగం బలోపేతం కావాలంటే కేవలం చేనేత కార్మికులు మాత్రమే కాకుండా మొత్తం పద్మశాలి సమాజం చేనేతకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారమైతేనే చేనేత వృత్తిపై ఆధారపడిన వేలాది కుటుంబాలకు భవిష్యత్తుపై భరోసా కలుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో గెలుపొందిన చైర్మన్ , కార్పొరేట్లు, కౌన్సిలర్లు మరియు చేనేత సహకార సంఘాలలో విజయం సాధించిన కార్యవర్గానికి సన్మాన అభినందన సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఈ చైతన్య మహాసభను విజయవంతం చేయడం ప్రతి పద్మశాలి కులబంధువు బాధ్యతగా భావించాలని కోరారు.

రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పద్మశాలి కులబంధువులు, చేనేత కార్మికులు, మహిళలు, యువత, సహకార సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కరీంనగర్కు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.


---

## అభివృద్ధి పనులను పరిశీలించిన కౌన్సిలర్ చక్రపాణి

గుమ్మడిదల ( మనం న్యూస్ ) ఆగస్టు 4 : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 21 వ వార్డు కౌన్సిలర్ శ్రీ చూర్ణం చక్రపాణి మంగళవారం నాడు అభివృద్ధి పనులను పరిశీలించారు. వార్డు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ మరియు సిబ్బందికి ఆయన సూచించారు. వార్డ్ లో జరుగుతున్న పనుల పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# సదాశివపేట, సంగారెడ్డి పట్టణాల్లో వైభవంగా గౌండ్ల కులస్థుల బోనాలు







**పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి**

సంగారెడ్డి ఆగస్టు 04 మనం న్యూస్ ప్రతినిధి : సదాశివపేట, సంగారెడ్డి పట్టణాల్లో గౌండ్ల కులస్థుల బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముందుగా సదాశివపేట పట్టణంలోని దుర్గమ్మ గుడిని సందర్శించిన నిర్మలా జగ్గారెడ్డి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గౌండ్ల కులస్థులు నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, టీపీసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు, కౌన్సిలర్ నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం సంగారెడ్డి పట్టణంలో జరిగిన గౌండ్ల కులస్థుల బోనాల వేడుకలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు, గౌౌరె పొట్టేళ్లతో అలంకరించిన ఫలహారం బండి ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ జోగిని అవిక బోనం ఎత్తుకుని ఈ ఉత్సవంలో పాల్గొనడం విశేషం.

ఈ కార్యక్రమంలో గౌండ్ల సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, నరేందర్ చక్రవర్తి గౌడ్ , సురేందర్ గౌడ్, నక్క నాగరాజు గౌడ్, ఆర్. సుధాకర్ గౌడ్, దుర్గా గౌడ్, భరత్ గౌడ్, ఫని, కిరణ్, శ్రీకాంత్ , మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

**పీహెచ్సీ మీర్జాపూర్ పరిధిలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల తనిఖీ**

హుస్నాబాద్, రిపోర్టర్:ఆగస్టు 4 మనం న్యూస్: సీజనల్ వ్యాధుల నివారణ, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపు లక్ష్యంగా పీహెచ్సీ మీర్జాపూర్ పరిధిలో మంగళవారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు.

హుస్నాబాద్ మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ పి. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో మీర్జాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, హాస్టల్లను సందర్శించి పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు దోమల వ్యాప్తిని నివారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

ఈ సందర్భంగా మీర్జాపూర్ గ్రామంలోని చింతలవాడలో ఇండ్లపై నుంచి వెళ్తున్న హై వోల్టేజ్ విద్యుత్ వైర్లు, విద్యుత్ స్తంభాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ సర్పంచ్ వేల్పుల సంపత్ కుమార్ మండల స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇండ్లపై నుంచి వెళ్తున్న హై వోల్టేజ్ విద్యుత్ వైర్లను తొలగించి, సురక్షిత దూరంలోకి మార్చేందుకు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ సందర్భంగా పీహెచ్సీ మీర్జాపూర్లో నిర్వహిస్తున్న ఆషా డే కార్యక్రమంలో పాల్గొని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. జ్వరాలు, డెంగీ, మలేరియా, వైరల్ ఫీవర్ల వంటి సీజనల్ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, బాధితులకు సకాలంలో తగిన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతి ఆశా కార్యకర్త ప్రతిరోజు కనీసం 30 గృహాల్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని, డ్రై డే కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపట్టాలని ఆదేశించారు. నిర్వహించిన సర్వేలు, గుర్తించిన జ్వర కేసులు, చేపట్టిన నివారణ చర్యలకు సంబంధించిన వివరాలను రికార్డుల్లో తప్పనిసరిగా నమోదు చేసి నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ, వైద్య సిబ్బంది, గ్రామ సర్పంచులు , వేల్పుల సంపత్ కుమార్ (మీర్జాపూర్),భూక్య రాజేశ్వరి, తిరుపతి నాయక్ (వంగరామాయపల్లి), ఉప సర్పంచులు స్వరనుకుమార్, రాజు, గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జనాభాకనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయాలి

**జహీరాబాద్ లోక్ సభ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జ్జి వేణుమాధవ్ టిఆర్ఎస్ సంకల్ప సభ పోస్టరు ఆవిష్కరణ**




జహీరాబాద్ ఆగస్టు 4 మనం న్యూస్: తెలంగాణ రాష్టంలో విచిత్ర రాజకీయాలు నడుస్తున్నా యని జహీరాబాద్ లోక్ సభ నియోజకవర్గం తెలంగాణ రక్షణ సేన పార్టీ ఇంఛార్జ్జి వేణుమాధవ్ వెల్లడించారు. బిసిలకు 50శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన డిమాండు చేశారు. జహీరాబాద్ పట్టణం లోని అతిథి ఇన్ హోటల్ లో టిఆర్ఎస్ సంకల్ప సభ గోడ పత్రిక (వాల్ పోస్టరు) ను ప్రత్యేకించి ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అయన స్థానిక విలేకరులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ నెల 6వ తేదీన హైదరాబాద్ నగరంలోని సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన సంకల్ప సభకు జహీరాబాద్ లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని అన్ని శాసన సభ నియోజకవర్గాల నుంచి వేలాది మంది హాజరు కానున్నరన్నారు. విద్య, ఉపాధి, రైతులకు న్యాయం, బీసీలకు ప్రాధాన్యత అంశాలే కవితక్క ప్రధాన ఎజెండా అని ఆయన స్పష్టం చేశారు. జనాభాకను గుణంగా రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. అప్పుడే సరైన న్యాయం జరుగుతుంద న్నారు. బీసీ, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీలకు అధిక శాతం పార్టీ ఇంచార్జీల బాధ్యతలు అప్పగించడం జరిగిందని వివరించారు. హైదరాబాద్ నుండి ముంబయి వయా జహీరాబాద్ కు హై స్పీడ్ ట్రైన్ కోసం కవితక్క మొదట గళం విప్పారని గుర్తు చేసారు. బుల్లెట్ ట్రైన్ కోసం కూడా బేషరతుగా పోరాడుతామన్నారు. నిమ్జ్ లో రైతులకు న్యాయం చేయాలని, పరిశ్రమలు వస్తేనే అభివృద్ధి, ఉపాధి పెరుగుతుందన్నారు. ఇప్పటి వరకు పరిశ్రమలు రాలేదని, నిర్లక్ష్యం పనికిరాద న్నారు. జహీరాబాద్ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తామని ఆయన ప్రకటఈ సమావేశంలో టిఆర్ఎస్ సంగారెడ్డి జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మొహమ్మద్ సిరాజ్, శివశంకర్ పాటిల్, కోహీర్ శ్రీనివాస్, శంకర్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, మొహమ్మద్ మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్: భారీ వర్షానికి పశువుల కొట్టం కూలి దూడ మృతి

**- జులాల్పూర్ లో ఘటన - ఎమ్మార్వో, గిర్ధవర్ పరిశీలన**
**- బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందిస్తామని ఎమ్మార్వో హామీ**



నారాయణఖేడ్, ఆగస్టు 04 (మనం న్యూస్): నారాయణఖేడ్ మండలం జులాల్పూర్ గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఓ పశువుల కొట్టం కూలిపోయి దూడ మృతి చెందిన సంఘటన జరిగింది.

గ్రామానికి చెందిన మౌలాన్ సాబ్ కు చెందిన పశువుల కొట్టం వర్షానికి కూలిపోవడంతో లోపల ఉన్న దూడ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో బాధిత కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది.

సమాచారం తెలుసుకున్న నారాయణఖేడ్ ఎమ్మార్వో చంద్రశేఖర్ మరియు గిర్ధవర్ మాధవరెడ్డి మంగళవారం రోజున సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కూలిపోయిన కొట్టం, మృతి చెందిన దూడను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ, 'భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం. నిబంధనల ప్రకారం బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం' అని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో కూడా వర్షాలు పడే అవకాశం ఉన్నందున పశువుల యజమానులు అప్రమత్తంగా ఉండాలని, పాత మరియు బలహీనంగా ఉన్న కొట్టాలను బలోపేతం చేసుకోవాలని అధికారులు సూచించారు.

గ్రామస్తులు ఈ సందర్భంగా అధికారులు తక్షణమే స్పందించి పరిశీలించడంపై హర్షం వ్యక్తం చేశారు.

# మూసానగర్‌లో మురికి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన

**పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, కమిషనరు, కౌన్సిలరు**

జహీరాబాద్ ఆగస్టు 4 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణంలోని మూసానగర్ కాలనీ (22వ వార్డు నెంబరు) లో మురికి కాలువ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్మన్ మొహమ్మద్ యూనుస్, మున్సిపల్ కమిషనరు జి ప్రభాకర్ యాదవ్, స్థానిక కౌన్సిలరు మొహమ్మద్ జమిలొద్దీన్, మున్సిపల్ ఏఈ మొహమ్మద్ ఖాజా, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భూమి పూజ కూడా చేశారు. మంగళవారంనాడు ఈ మురికి కాలువల నిర్మాణపు పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. పట్టణ పరిధిలోని 22వ వార్డులో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా మురికి కాలువ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ మొహమ్మద్ యూనుస్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, నాయకులు, కాలనీవాసుల సమక్షంలో సిమెంటు, కాంక్రీట్ పోసి కొత్తగా నిర్మాణపు పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్



చైర్మన్ మొహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ వర్షకాలంలో మురుగు నీరు నిల్వ ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. ఈ పారిశుద్ధ్య సమస్యలతో పాటు దోమల వ్యాప్తి, అంటువ్యాధులు వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుందని తెలిపారు. ఈ సమస్యలను పూర్తిగా నివారించేందుకు నాణ్యమైన మురికి కాలువ నిర్మాణాన్ని చేపట్టామని చెప్పారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపల్ పాలకవర్గం ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు,మురికి కాలువలు,తాగునీటి సౌకర్యాలు, వీధి దీపాలు వంటి అభివృద్ధి పనులు కొనసాగుతు న్నాయని తెలిపారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు. నిర్ణీత గడువులో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. అలాగే స్థానిక ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరుగా చేసి మున్సిపల్ నుండి




వచ్చే చెత్త బండి వావనంలోనే వెయ్యాలని కోరారు. స్థానిక ప్రజలు కూడా ఈ అభివృద్ధి పనులను హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ఎన్నో సంవత్సరాలుగా నెలకొన్న సమస్యకు పరిష్కారం లభిస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ మొహమ్మద్ యూనుస్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి ప్రభాకర్ యాదవ్, ఏఈ ఖాజా,వార్డు కౌన్సిలరు జమీలుద్దీన్, వివిధ ప్రాంతాల కౌన్సిలర్లు మొహమ్మద్ జహంగీర్ ఖురేషి, మొహమ్మద్ అక్రమ్, నాయకులు మొహమ్మద్ బర్కత్ అలి,ఎంఐ ముఖీమ్ మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ పట్టణంలో విస్తృత కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

హుస్నాబాద్, రిపోర్టర్: ఆగస్టు 4 మనం న్యూస్: హుస్నాబాద్ పట్టణంలో ఏసిపి సదానందం పర్యవేక్షణలో మంగళవారం పోలీసులు విస్తృత 'కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం' నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా బ్లాకులను క్షుణ్ణంగా సోదా చేసిన పోలీసులు, ఎలాంటి సరైన పత్రాలు (డాక్యుమెంట్లు) లేని 45 బైక్లు, ఒక ఆటోలపై కేసు నమోదు చేసినట్లు, అలాగే అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మూడు బెల్ట్ షాపులపై కేసులు నమోదు చేసి, వారి వద్ద నుండి 20 లీటర్ల మద్యాన్ని స్వాధీనం. చేసినట్లు హుస్నాబాద్ సీఐ శ్రీధర్ తెలిపారు.

తనిఖీల అనంతరం హుస్నాబాద్ ఏసీపీ సదానందం గారు స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, గంజాయి అమ్మినా లేదా తాగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఏదైనా అత్యవసర సమయంలో లేదా ప్రమాదంలో వెంటనే 'డయల్ 100' ని సంప్రదించాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోరారు. సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర, సిద్దిపేట సురక్ష నేత్ర, షీ సేఫ్, వంటి పోలీస్ సేవల ప్రాముఖ్యతను స్థానికులకు వివరించారు. అపరిచితులకు, ఎలాంటి గుర్తింపు కార్డులు లేని వారికి ఇల్లు అద్దెకు ఇవ్వవద్దని, పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతే అద్దెకు ఇవ్వాలని సూచించారు. సిద్దిపేట ఎసిపి సదానందం, హుస్నాబాద్ సీఐ ,శ్రీధర్ చేర్యాల్, సిఐ రమేష్, ఎస్ఐలు మహేష్, ప్రశాంత్ , హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## స్వచ్ఛ విద్యాలయ పురస్కారం ఉపాధ్యాయుల అంకిత భావానికి పట్టం

**వంగ మహేందర్ రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రధానోపాధ్యాయుడు రామస్వామి గౌడ్కు సన్మానం**

నంగునూరు, ఆగస్టు 04 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన స్వచ్ఛ విద్యాలయ పురస్కారం కోసం ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి అన్నారు. పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నంగునూరు ఉన్నత పాఠశాలను సందర్శించిన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన



కల్పించడం, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన కార్యక్రమాల ఫలితంగా ఈ అరుదైన గౌరవం పాఠశాలకు దక్కిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమని అన్నారు. విద్యతో పాటు పరిశుభ్రత, క్రమశిక్షణ, విలువల బోధనకు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే నంగునూరు పాఠశాలకు ఈ గౌరవం దక్కిందని పేర్కొన్నారు. ఈ పురస్కారం జిల్లాలోని ఇతర పాఠశాలలకు సైతం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ, ఈ అవార్డు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు అందరి సమిష్టి కృషికి దక్కిన గుర్తింపని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యా ప్రమాణాలతో పాటు పరిశుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీఆర్టీయూ టీఎస్ నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొని ప్రధానోపాధ్యాయుడికి అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో లభించిన ఈ పురస్కారం నంగునూరు మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని వారు హర్షం వ్యక్తం చేశారు.ఆర్ టి యు నంగునూరు శాఖ అధ్యక్షులు శ్రీ ఎర్ర పార్థసారథి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర పార్థసారథి, రామస్వామి, ఒగులం రాజిరెడ్డి, భూపతి రెడ్డి, నరేశ్, కొత్తపల్లి రవి, జైపాల్ యాదవ్, సింగాబట్టు, రామరాజు,కోరే రాములు, మహేందర్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అల్గోలు గ్రామంలో దోమల నివారణకు గడ్డి మందు పిచికారీ







జహీరాబాద్ ఆగస్టు 4 మనం న్యూస్: జహీరాబాద్ మండలం అల్గోలు గ్రామంలో దోమల నివారణకు గడ్డి మందు పిచికారి చేశారు మంగళవారం నాడు గ్రామ సర్పంచ్ చల్లా శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.వర్షాకాలంలో ఆల్గోలు గ్రామంలో గడ్డి అధికంగా పెరగడంతో దోమల సమస్య తీవ్రరూపం దాల్చే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామ ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యగా మంగళవారంనాడు గ్రామంలోని పలు ప్రాంతాల్లో గడ్డి మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచి చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచి బుజ్జమ్మ, వవివిధ వార్డు సభ్యులు వీరన్న, ఆలోక్, పట్వారి ఖైమొద్దీన్, పంచాయతీ కార్యదర్శి డేవిడ్ రాజ్, బీఆర్ఎస్ నాయకుడు అనిల్ కుమార్, బల్రాజ్తో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, దోమల వ్యాప్తిని అరికట్టడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని గ్రామ ప్రజాప్రతినిధులు తెలిపారు. గ్రామస్థులు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.